క్లుప్తంగా

అభ్యంతరాలు స్వీకరించండి


మాట్లాడుతున్న తహసీల్దార్ ముంతాజ్

కడ్తాల్: ఓటరు జాబితాల్లో గుర్తించిన డబుల్ ఓట్లు, మృతి చెందిన వారి వివరాలను.. మరో సారి క్షేత్రస్థాయిలో పర్యటించి సేకరించాలని, విచారణ చేసి, అభ్యంతరాలను స్వీకరించాలని తహసీల్దార్ ముంతాజ్ బీఎల్ఓలకు సూచించారు. అనంతరం నివేదికలు పొందుపరచాలని ఆదేశించారు. బుధవారం తహసీల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఓటర్ జాబితా గురించి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో డీటీ ఆదిత్య, ఆర్ఐలు రాజిరెడ్డి, వహీద్ పాల్గొన్నారు.

వెంకట్‌రెడ్డి మృతి తీరని లోటు


వెంకట్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా తదితరులు

కడ్తాల్: సింగిల్‌విండో డైరెక్టర్ శ్రీపాతి వెంకట్ రెడ్డి మృతి.. ప్రాంత రైతాంగానికి తీరని లోటని డీసీసీబీ డైరెక్టర్, సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్తా అన్నారు. మండల పరిధి ముద్విన్ గ్రామానికి చెందిన వెంకట్‌రెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ మేరకు బుధవారం సింగిల్‌విండో చైర్మన్, పాలకమండలి సభ్యులతో కలిసి స్వగ్రామంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. స్థానిక సింగిల్ విండో కార్యాలయం వద్ద వెంకట్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన రైతాంగానికి చేసిన సేవలను కొనియాడారు. సింగిల్‌విండో వైస్ చైర్మన్ సత్యం, డైరెక్టర్లు వెంకటయ్య, సేవ్యానాయక్, వెంకటేశ్, అంతిరెడ్డి, దోల్యానాయక్,జంగమ్మ, రమేశ్, సీఈఓ దెవేందర్, సిబ్బంది పద్మకర్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు యాదయ్య, నర్సింహగౌడ్, వినోద్ పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

మంచాల: రంగాపూర్ వయా దాద్‌పల్లి మీదుగా మాల్ వరకు రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు, మాజీ సర్పంచ్ బైరిక రమాకాంత్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడారు. రంగాపూర్ మార్గం సింగిల్ కావడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రోడ్డు విస్తరణ చేయాలని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, రోడ్డు రవాణా అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా.. 12 కిలో మీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.9 కోట్లు మంజూరు చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కోటి నాయక్, మాధవ రెడ్డి, బాల్‌రెడ్డి, తిరుమలేశ్, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక


నూతన సభ్యులు

ఇబ్రహీంపట్నం: గీతా కార్మిక సహకార సంఘం శేరిగూడ, మల్‌శెట్టిగూడ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్‌గా శ్రీశైలంగౌడ్, వైస్ ప్రెసిడెంట్‌గా శ్రీరాములుగౌడ్, జనరల్ సెక్రటరీగా కాకి అంజయ్యగౌడ్, మేనేజింగ్ డైరెక్టర్‌గా శ్రీనివాస్‌గౌడ్, మేనేజింగ్ డైరెక్టర్‌గా పిరంగి వెంకటేశ్‌గౌడ్‌లను నియమించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ.. తనను నమ్మి బాధ్యతలు అప్పగించిన సభ్యులకు, కుల పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.

చెట్లు నరికితే చర్యలు

ఎల్మినేడు సెక్షన్ అధికారి లావణ్య


చెట్లను పరిశీలిస్తున్న అధికారి

సాక్షి ఎఫెక్ట్..

ఇబ్రహీంపట్నం రూరల్: ప్రభుత్వ బడిలో చెట్లు నరికివేసిన వారిపై చర్యలు తీసుకుంటామని అటవీశాఖ ఎల్మినేడు సెక్షన్ అధికారి లావణ్య అన్నారు. 'ఇష్టారాజ్యంగా చెట్ల నరికివేత' అనే శీర్షికన బుధవారం 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి అటవీ శాఖ అధికారులు స్పందించారు. ఆదిబట్ల మున్సిపాలిటీ సాహేబ్‌గూడ ప్రభుత్వ పాఠశాలను లావణ్య సందర్శించారు. చెట్లు నరికివేసినట్లు నిర్ధారించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రెండు మహావృక్షాలను నరికి వేశారని తెలిపారు. చెట్లను నరికిన వ్యక్తులపై తగిన చర్యలు తీసుకొని, కేసు నమోదు చేస్తామని ఆమె స్పష్టం చేశారు.

వీడని ముసురు.. ముసురుతున్న రోగాలు

వీడని ముసురు వర్షాలు. వాతావరణంలో వచ్చిన మార్పులు. వెరసి ప్రబలుతున్న విషజ్వరాలతో ప్రజలు మంచాన పడుతున్నారు. జ్వరంతో పాటు.. కాళ్ల, కీళ్ల నొప్పులు, తలనొప్పి, వాంతులు, విరేచనాలతో బాధపడుతూ.. వైద్యమో నారాయణ అంటూ ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులకు పరుగు తీస్తున్నారు.

వాతావరణ మార్పులు..
- మంచానపడుతున్న ప్రజలు
- విషజ్వరాలతో ఆస్పత్రులకు పరుగు
- నిత్యం సీహెచ్‌సీకి 250 మంది జ్వరపీడితులు
- డెంగీ, మలేరియా కేసుల నమోదు


వైద్యం కోసం సీహెచ్‌సీకి వచ్చిన జ్వర పీడితులు


వాంతులు, విరేచనాలతో చికిత్స పొందుతున్న రోగులు

యాచారం: అసలే వర్షాకాలం. అదీ సీజనల్ వ్యాధుల కాలం. ఆపై వాతావరణంలో చోటుకున్న మార్పులు, పరిసర ప్రాంతాల్లో నెలకొన్న పారిశుద్ధ్య లోపం కారణంగా ప్రజలు ముసుగుతన్నేస్తున్నారు. డెంగీ, మలేరియా తదితర వ్యాధులతో బాధపతూ మండలంలోని 24 గ్రామాల నుంచి యాచారం ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాని(సీహెచ్‌సీ)కి నిత్యం 250 మందికి పైగా వస్తున్నారు. మంతన్‌గౌరెల్లి, నల్లవెల్లి, తాడిపర్తి, నానక్‌నగర్, చింతుల్ల, మొండిగౌరెల్లి, నక్కర్తమేడిపల్లి, గునుగల్, చింతపట్ల, మాల్ గ్రామాల నుంచి రోగులు తరలి వస్తున్నారు.

పారిశుద్ధ్య లోపం..

ప్రతి రోజు వందల సంఖ్యలో అనారోగ్య సమస్యలతో సీహెచ్‌సీకి వస్తున్నారు. అలా వస్తున్న వారిలో రెండుమూడు డెంగీ కేసులు ఉంటున్నాయని అక్కడి వైద్యులు పేర్కొంటున్నారు. కురుస్తున్న వర్షాలతో గ్రామాల్లో చెత్తాచెదారం పేరుకుపోయి ముందుకు సాగని డ్రైనేజీ కాల్వలు, తద్వారా వస్తున్న దుర్వాసన, పెరుగుతున్న దోమల కారణంగా ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారు. మిషన్ భగీరథ ట్యాంకులను శుభ్రం చేయకపోవడం కూడా ఇందుకు కారణమేనని పలువురు వాపోతున్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు వచ్చే రోగుల్లో అత్యధికంగా వాంతులు, విరేచనాలతో బాధపడుతున్న వారే ఉన్నట్లు సమాచారం. అలా వస్తున్న వారికి ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 వరకు వైద్య సేవలు అందిస్తున్నారు. ఆ తర్వాత రోగులకు ఎంత సీరియస్ ఉన్నా ఇంటికి వెళ్లకతప్పడం లేదు.

రాత్రిపూట వైద్యం లేదు

పేరకే సీహెచ్‌సీ. అందులో రాత్రి పూట వైద్యులు అందుబాటులో ఉండరు. వైద్య సేవలు అందవు. నాగార్జునసాగర్– హైదరాబాద్ రహదారిపై నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతుంటాయి. రాత్రి వేళలో ప్రమాదాలు జరిగితే.. ఈ ఆస్పత్రిలో వైద్య సేవలు అందవు. ఇబ్రహీంపట్నం, నగరంలోని ప్రైవేట్ ఆస్పత్రులకు పరుగులు తీయాల్సిందే.

నాలుగు రోజులుగా..



నాలుగు రోజులుగా చలిజ్వరం వస్తోంది. దాంతో పాటు కాళ్ల, కీళ్ల నొప్పులు, తలనొప్పితో బాధపడుతున్నాను. యాచారం ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్నాను. మందులు ఇచ్చారు. జ్వరం తగ్గినట్లే తగ్గి మళ్లీ వస్తోంది. జాగ్రత్తగా ఉండాలని డాక్టర్లు చెప్పారు.

– యాదమ్మ, అయ్యవారిగూడెం

మెరుగైన వైద్యం అందిస్తున్నాం



వాతావరణ మార్పులతో ప్రజలు ఎక్కువగా విషజ్వరాలతో బాధపడుతున్నారు. కాళ్లు, కీళ్ల నొప్పులతో పాటు వాంతులు, విరేచనాలతో ఆస్పత్రికి వస్తున్నారు. అన్నిరకాల వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేస్తున్నాం. డెంగీ కేసులు వస్తున్నాయి. రక్త పరీక్షలు చేసి, తగిన మందులు అందజేస్తున్నాం.

– డాక్టర్ నవిన్‌కుమార్, సీహెచ్‌సీ, ఇన్‌చార్జి

ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ మోసం


ఆమనగల్లు: నిరాహార దీక్షలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హరిప్రసాద్

- ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలబెట్టుకోవాలి
- కమలనాథుల డిమాండ్
- బీజేపీ ఒకరోజు దీక్ష విజయవంతం

ఆమనగల్లు: ఆరు గ్యారంటీల పేరుతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ.. వాటిని అమలు చేయకుండా ప్రజలు మోసం చేస్తుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కండె హరిప్రసాద్ ఆరోపించారు. హామీ మేరకు ఆ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని, లేని పక్షంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పదవినుంచి వైదొలగాలని డిమాండ్ చేశారు. హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. ఆమనగల్లు మున్సిపాలిటీతో పాటు పరిధి 13 గ్రామాల్లో బుధవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఒకరోజు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మాట నిలబెట్టుకోలేని కాంగ్రెస్‌ను.. స్థానిక ఎన్నికల్లో నిలదీయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను ప్రజలు విశ్వసించడం లేదని, బీజేపీనే ప్రత్యామ్నాయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు విక్రంరెడ్డి, నాయకులు నర్సింహ, లక్ష్మణ్, శ్రీకాంత్‌సింగ్, కృష్ణ యాదవ్, కృష్ణనాయక్, చెన్నకేశవులు, రవిరాథోడ్, ప్రశాంత్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు. మండల పరిధి మంగళపల్లిలో పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో దీక్ష నిర్వహించారు.


మాడ్గుల: నిరాహారదీక్షలో బీజేపీ నాయకులు

తలకొండపల్లిలో..

తలకొండపల్లి మండలం, పరిధి గ్రామాల్లో ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ శ్రేణులు దీక్ష నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు రవిగౌడ్, నాయకులు పాండు, అనిల్, నీలకంఠం పాండు, హరికాంత్, యాదయ్య, బాలకృష్ణ పాల్గొన్నారు.

దివ్యాంగుల పింఛన్ పెంచాలి

మాడ్గుల: వద్ధులు, దివ్యాంగుల పింఛన్లను ప్రభుత్వం వెంటనే పెంచాలని, అర్హులైన రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫీ చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రం, ఇర్విన్ గ్రామంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోరుతూ కమలనాథులు నిరహారదీక్ష చేపట్టారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పెద్దయ్య యాదవ్, నాయకులు రామకిషన్, వెంకటేశ్, దండు శ్రీను, వెంకన్న, అశోక్, సునిల్, హరీశ్ పాల్గొన్నారు.

ప్రజా క్షేత్రంలో ఎండగడతాం

కడ్తాల్: అధికారం చేపట్టి 20 నెలలైనా.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ సరిగా అమలు చేయడం లేదని బీజేపీ నాయకులు ఆరోపించారు. నాడు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంతో పాటు.. పరిధి గ్రామాల్లో బుధవారం ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను అమలు చేయాలని, లేని పక్షంలో ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ పాలనను ఎండగడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మహేశ్, నాయకులు సాయిలాల్ నాయక్, మాన్యనాయక్, బాలకృష్ణగౌడ్, యాదగిరి, నరేశ్, శ్రీశైలంగౌడ్ ఉన్నారు.


చరికొండలో దీక్ష చేపట్టిన బీజేపీ నాయకులు

8న చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ

కడ్తాల్: మండల పరిధి రావిచేడ్ గ్రామంలో ఈ నెల 8న తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నామని రజక సంఘం నాయకులు తెలిపారు. ఈ మేరకు బుధవారం సంఘం నాయకులు.. నగరంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆయన నివాసంలో కలిసి.. కార్యక్రమానికి రావాలని కోరుతూ.. ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ డాక్టర్ శ్రీను, సంఘం అధ్యక్షుడు రవికుమార్, నాయకులు దెవేందర్, పాండు, రమేశ్ తదితరులు ఉన్నారు.

చెత్త తొలగించి.. మురుగు పారించి

డ్రైనేజీ కాల్వను శుభ్రం చేసిన పారిశుద్ధ్య సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..

ఇబ్రహీంపట్నం రూరల్: 'మురుగు పారి.. ముక్కుపుటాలు అదిరి' అనే శీర్షికన బుధవారం 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి మున్సిపాలిటీ, టీఎస్ఐఐసీ అధికారులు స్పందించారు. మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ ఆదేశాల మేరకు.. టీసీఎస్ ఎదుట భూగర్భ డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్త చెదారాన్ని సిబ్బంది తొలగించారు. దీంతో మురుగు సాఫీగా ముందుకు సాగింది. అనంతరం డీఈ స్వర్ణకుమార్, టీఎస్ఐఐసీ ఏఈలు పర్యటించారు. రోడ్డు వెంట భూగర్భ డ్రైనేజీ పనులు చేయడానికి అంచనా వేశారు. రోడ్డుపై నిలిచిన మురుగునీరు ఉన్న చోట బ్లీచింగ్ పౌడర్ చల్లించారు.


టీసీఎస్ వద్ద భూగర్భ డ్రైనేజీకి మరమ్మతు చేస్తున్న సిబ్బంది


పైప్‌లైన్ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి తదితరులు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- నియోజకవర్గ అభివృద్ధికి కృషి
- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కడ్తాల్: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం కడ్తాల్ మండలం రేఖ్యాతండా పంచాయతీ పరిధి టాక్‌రాజ్‌గూడ తండాలో రూ.5 లక్షల వ్యయంతో తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు పనులను అధికారులు, నాయకులతో కలిపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని చెప్పారు. ఇళ్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లతో పాటు, పేదలకు రేషన్‌కార్డుల ద్వారా సన్నబియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి, వంట గ్యాస్ తదితర సంక్షేమ పథకాలను అందజేస్తుందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి సీఎం రేవంత్ నాయకత్వంలో కాంగ్రెస్ సర్కార్ ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రావ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్, సింగిల్‌విండో డైరెక్టర్లు వెంకటేశ్, డాక్టర్ శ్రీను, మార్కెట్ డైరెక్టర్ అజీమ్, మాజీ ఎంపీటీసీ పర్వతాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ఓర్వలేకే బీజేపీ డ్రామా

- ధర్నాలు, దీక్షలతో హడావుడి
- నిరసనలు ఇక్కడ కాదు.. ఢిల్లీలో చేయండి
- రాష్ట్రానికి రావాల్సిన నిధులు తెండి
- కాంగ్రెస్ పార్టీ నాయకులు


సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

కడ్తాల్: రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే బీజేపీ నాయకులు ధర్నాలు, నిరాహార దీక్షలు చేపడుతూ డ్రామాలు ఆడుతున్నారని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. దీక్షలు ఇక్కడ కాదని, బీసీలకు 42శాతం రిజర్వేషన్, రైతులకు యూరియా, రాష్ట్రానికి రావాల్సిన నిధులకోసం ఢిల్లీలో చేయాలని హితవు పలికారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక.. బీజేపీ శ్రేణులు ధర్నాలు, నిరాహార దీక్షల పేరిట డ్రామాలు ఆడుతున్నారని పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహులు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక నియోజకవర్గంలో.. విద్య, వైద్యం, సాగు, తాగునీరు, విద్యుత్, మహిళా సాధికారిత, రైతు సంక్షేమం తదితర రంగాలకు పెద్దపీట వేసిందని తెలిపారు. రూ.వందల కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. స్థానిక ఎన్నికల్లో లబ్ధికోసమే బీజేపీ నాయకులు నిరసనలు చేపడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, నాయకులు రవి, లక్పతినాయక్, మల్లేశ్‌గౌడ్, సత్యం, శ్రీను, వినోద్, జవహర్‌లాల్, తులసీరాం ఉన్నారు.

రేబిస్‌ను అరికట్టడమే లక్ష్యం


టీకా కార్యక్రమంలో కమిషనర్ తదితరులు

తుర్కయంజాల్: రేబిస్ వ్యాధిని అరికట్టడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కె.అమరేందర్ రెడ్డి అన్నారు. 100 రోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం మన్నెగూడ చలసాని కల్యాణ మండపంలో రేబిస్ టీకా శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో 320 పెంపుడు, 23 వీధి కుక్కలకు వ్యాక్సిన్ వేశామని తెలిపారు. శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ వనిత, బ్లూక్రాస్ ఇన్‌చార్జి కుమారి తదితరులు పాల్గొన్నారు.


కడ్తాల్: మైసిగండిలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తదితరులు


ఆమనగల్లు: గణనాథుడి సన్నిధిలో మహిళల సామూహిక కుంకుమార్చన

బొజ్జగణపయ్యకు విశేష పూజలు

చవితి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఇబ్రహీంపట్నం, కల్వకుర్తి నియోజకవర్గ పరిధి ప్రాంతాల్లో వాడవాడలా కొలువుదీరిన గణనాథులకు బుధవారం భక్తజనం భక్తిశ్రద్ధలతో విశేష పూజలు చేశారు. అనంతరం స్వామివార్లకు పిండి వంటలను నైవేద్యంగా సమర్పించారు. ఈ సందర్భంగా అన్నప్రసాద వితరణ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పలుచోట్ల బొజ్జగణపయ్య నిమజ్జనోత్సవం చేశారు. ఊరేగింపుగా, ఆటపాటలతో గంగమ్మ ఒడికి చేర్చారు. నిమజ్జనాన్ని పురస్కరించుకొని స్వామివారి చేతిలోని లడ్డూను వేలంలో దక్కించుకోవడానికి పలువురు పోటీపడ్డారు.

–సాక్షి, నెట్‌వర్క్


కడ్తాల్: మైసిగండిలో అన్నప్రసాద వితరణ


ఆమనగల్లు: తలకొండపల్లి మండలం గట్టుప్పలపల్లిలో..


తుర్కయంజాల్: గణనాథుడి పూజలో డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య తదితరులు


కడ్తాలో.. గణపతికి పూజలు చేస్తున్న సీఐ గంగాధర్ తదితరులు


ఇబ్రహీంపట్నం: ప్రైవేట్ ఆస్పత్రి ఆధ్వర్యంలో..


ఇబ్రహీంపట్నం: ఎలిమినేడు ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ గణపతి వద్ద.. బీఆర్ఆర్ చైర్మన్ రాంరెడ్డి


కడ్తాల్‌లో..


మంచాల: లోయపల్లిలో..


అబ్దుల్లాపూర్‌మెట్: మైత్రీకుటీర్‌లో..